తనిఖీల్లో పట్టుబడిన నగదులో రూ.2.15 కోట్లు విడుదల

జిల్లా ఎన్నికల అధికారి ప్రియాంక ఆల

కొత్తగూడెం టౌన్, నవంబర్ 6: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో తనిఖీల్లో పట్టుబడిన 109 కేసులకు సంబంధించిన రూ.2,45,76,000 నగదులో రూ.2,15,62,860 నగదును విడుదల చేసినట్లు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రియాంక ఆల సోమవారం తెలిపారు. నగదుకు సంబంధించిన సరైన పత్రాలు చూపిన వారి నగదును క్లియర్ చేశామన్నారు. తనిఖీల సమయంలో ఎన్నికల అధికారులకు నగదు అప్పగించిన వారు, అక్కడ రశీదు తీసుకోవాలన్నారు. అనంతరం నగదు విడిపించాలని ఐడీవోసీ కార్యాలయంలోని గ్రీవెన్స్ కమిటీకి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఓటర్లను ప్రలోభపెట్టే చర్యలు, డబ్బులు ఆశ చూపడం, మద్యం సరఫరా చేయడం, నేరపూరిత చర్యలకు పాల్పడినా, ఎన్నికల ప్రవర్తనా నియమావళికి విరుద్ధంగా ప్రచారం చేసినా, ఫొటోలు, వీడియోలు సీ విజిల్ యాప్‌లో ఫిర్యాదు చేయవచ్చని అన్నారు.

పట్టణాభివృద్ధికి నిధులు తీసుకొస్తాం..

మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి

బీఆర్ఎస్ కార్యాలయంలో మాట్లాడుతున్న కొత్తగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి

కొత్తగూడెం అర్బన్, నవంబర్ 6: కొత్తగూడెం పట్టణంలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు నిధులు తీసుకొస్తామని, ఈ మేరకు సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారని మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి స్పష్టం చేశారు. కొత్తగూడెంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో సోమవారం కౌన్సిలర్లతో కలిసి నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఆదివారం పట్టణంలో నిర్వహించిన 'ప్రజా ఆశీర్వాద సభ'కు వచ్చిన సీఎంకు రామవరం ప్రాంతవాసులకు ఇంటి పొజిషన్ సర్టిఫికెట్లు జారీ చేయాలని, చుంచుపల్లి నుంచి నవభారత్ వరకు చేపట్టిన బైపాస్ పనులను వెంటనే పూర్తి చేయాలని, 28, 35వ వార్డుల మధ్య ఉన్న రైల్వే ట్రాక్ వద్ద గేట్ ఏర్పాటు చేయాలని కౌన్సిలర్ల బృందంతో కలిసి తాను వినతిపత్రం అందజేశామన్నారు. సమస్యల పరిష్కారంపై సీఎం సానుకూలంగా స్పందించారన్నారు. సమావేశంలో కౌన్సిలర్లు సత్యభామ, కల్యాణి, సత్యవతి, సుజాత, సాహేరా బేగం, విజయలక్ష్మి, ప్రసాద్, లక్ష్మణ్, రుక్మాంగధర్, వేణుగోపాల్, పరమేశ్, ధర్మరాజు, నర్సింహారావు, బీఆర్ఎస్ నాయకులు యూసుఫ్, రజాక్ పాల్గొన్నారు.

క్రీడల్లో డీఏవీ విద్యార్థుల ప్రతిభ

విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్

పాల్వంచ, నవంబర్ 6 : పాల్వంచ డీఏవీ మోడల్ స్కూల్ విద్యార్థులు జీయర్ స్పోర్ట్స్ ఫెస్టివల్ 2023లో భాగంగా జిల్లాలో ఆదివారం జరిగిన పలు క్రీడల్లో ప్రతిభ కనబర్చారు. కరాటేలో ఎం.చేతన్(5వ తరగతి) ప్రథమ బహుమతి, ధనుశ్ దొర(ఏడో తరగతి) ప్రథమ బహుమతి, పి.చరణ్య(ఎనిమిదో తరగతి) ప్రథమ బహుమతి, బ్యాడ్మింటన్‌లో సుప్రత్ తబస్సుమ్ ప్రథమ బహుమతి, షయాన్స్‌బేగ్ ప్రథమ బహుమతి, ఫుట్‌బాల్‌లో శివగోపాల్ ద్వితీయ బహుమతి గెలుచుకున్నారు. వీరిని సోమవారం ప్రిన్సిపాల్ రామారావు, పీఈటీలు శ్యాం, రవికుమార్, దాస్, కేటీపీఎస్ యాజమాన్యం అభినందించారు.

కరాటేలో 'త్రివేణి' విద్యార్థుల ప్రతిభ

విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

కొత్తగూడెం ఎడ్యుకేషన్, నవంబర్ 6: లక్ష్మీదేవిపల్లి త్రివేణి పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న పవన్‌శ్రీకర్, 6వ తరగతి చదవుతున్న శివత ఆదివారం పాల్వంచ సన్‌రైజ్ స్పోర్ట్స్ అండ్ చారిటీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'జీయర్ స్పోర్ట్స్ ఫెస్టివల్' కరాటే పోటీల్లో మొదటి స్థానంలో నిలిచి పథకాలు సాధించారు. క్రీడాకారులను సోమవారం సంస్థ డైరెక్టర్ గొల్లపూడి జగదీశ్, సీఆర్వో కాట్రాగడ్డ మురళీకృష్ణ, ప్రిన్సిపాల్స్ శ్రీనివాస్‌సింగ్, వైవీ సురేశ్, సౌజన్య పాల్గొన్నారు.

సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం

కేంద్రాన్ని ప్రారంభిస్తున్న డీఎంవో అల్లీం

కొత్తగూడెం టౌన్, నవంబర్ 6: కొత్తగూడెం ఏఎంసీ పరిధిలోని సుజాతనగర్ మండలం డేగలమడుగు మంజిత్ కాటన్ ప్రైవేట్ లిమిటెడ్ జిన్నింగ్ మిల్లులో ఏర్పాటు చేసిన సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని సోమవారం జిల్లా మార్కెటింగ్‌శాఖ అధికారి ఎంఏ అల్లీం ప్రారంభించారు. మార్కెట్ కమిటీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, సీసీఐ అధికారి కిరణ్‌కుమార్‌తో కలిసి మిల్లుకు రైతులకు తీసుకొచ్చిన పత్తిని పరిశీలించారు. క్వింటా పత్తికి సర్కార్ మద్దతు ధర రూ.7,020గా నిర్ణయించిందన్నారు.

'ముక్కోటి' పనులకు టెండర్లు ఖరారు

భద్రాచలం, నవంబర్ 6: భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థాన పరిధిలో డిసెంబర్ 13 నుంచి జనవరి 2 వరకు జరుగనున్న ముక్కోటి ఏకాదశి అధ్యయనోత్సవాల పనులకు సంబంధించిన టెండర్లను సోమవారం ఆలయ ఈవో రమాదేవి ఖరారు చేసి వివరాలు వెల్లడించారు. భద్రాచలం, పర్ణశాల పరిధిలో 18 పనులు చేపట్టాల్సి ఉండగా రూ.77.42 లక్షలకు అంచనాలు రూపొందించి టెండర్లను ఆహ్వానించామన్నారు. వాటిలో 13 పనులకు రూ.60.09 లక్షలకు లెస్ టెండర్లు సమర్పించిన వారికి పనులు ఖరారు చేశామన్నారు. మరికొన్ని పనులకు త్వరలోనే టెండర్లు పిలిచి, తక్కువగా కోట్ చేసిన వారికి పనులు అప్పగిస్తామన్నారు.

మూడోరోజు 13 నామినేషన్లు

భద్రాద్రి కొత్తగూడెం,నవంబర్ 6.(నమస్తేతెలంగాణ) : అసెంబ్లీ ఎన్నికల నామినేషన్లు కొనసాగుతున్నాయి. మూడోరోజు జిల్లాలో మొత్తం 13మంది నామినేషన్లు వేశారు. పినపాక నుంచి వాసం మంగయ్య, పాల్వంచ దుర్గ స్వతంత్ర అభ్యర్థులుగా, ఇల్లెందులో చీమల వెంకటేశ్వర్లు కాంగ్రెస్, మోకాళ్ల కృష్ణ స్వతంత్ర అభ్యర్థి నామినేషన్ వేశారు. కొత్తగూడెంలో యువతరం పార్టీ తరపున పోట్రు ప్రవీణ్‌కుమార్, అశ్వారావుపేట నుంచి బీఆర్ఎస్ అభ్యర్థి మెచ్చా నాగేశ్వరరావు, కల్లూరి కిశోర్, ఆంగోత్ కృష్ణ, కుంజా నాగమణి, కంగాల కల్లయ్య స్వతంత్రులుగా నామినేషన్ వేశారు. భద్రాచలంలో బీఆర్ఎస్ నుంచి తెల్లం వెంకట్రావు, తెల్లం సీతమ్మ, పండ్ర హేమసుందర్ స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్లు వేశారు. తొలిరోజు ముగ్గురు నామినేషన్లు వేయగా రెండోరోజు ఏడుగురు నామినేషన్లు దాఖలు చేశారు.

అలరించిన ఫ్యాన్సీడ్రెస్ పోటీలు

ఫ్యాన్సీడ్రెస్‌లో విద్యార్థులు

రామవరం, నవంబర్ 6 : కార్మిక ప్రాంతమైన ధన్బాద్‌లోని సెయింట్ జోసెఫ్ పాఠశాలలో సోమవారం ఎల్‌కేజీ, యూకేజీ విద్యార్థులకు ఫ్యాన్సీడ్రెస్ పోటీలు నిర్వహించారు. ప్రిన్సిపాల్ బ్రదర్ రాజశేఖర్‌రెడ్డి జ్యోతిప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభించారు. విద్యార్థుల వేషధారణలు అందరినీ అలరించాయి. న్యాయ నిర్ణేతలుగా సిస్టర్ సుచిత్ర, నాగమణి, టీచర్ విజయకుమార్ వ్యవహరించారు.

'శ్రీరాగా'లో సైన్స్ ఎక్స్‌పో

కొత్తగూడెం ఎడ్యుకేషన్, నవంబర్ 6 : మున్సిపాలిటీ పరిధిలోని మేదరబస్తీలో ఉన్న శ్రీరాగా స్కూల్‌లో సోమవారం సైన్స్ ఎక్స్‌పో నిర్వహించారు. మొత్తం 92 ప్రాజెక్టు నమూనాలు ప్రదర్శించారు. నర్సరీ నుంచి పదో తరగతి విద్యార్థులు ఈ ప్రాజెక్టులను తయారుచేశారు. మొదటి బహుమతి చంద్రయాన-3(అఖిల్, కల్యాణ్, హేమంత్), ద్వితీయ బహుమతి విద్యుత్ ఉత్పత్తి కేంద్రం(మురళీధర్, శివశంకర్, చాణక్య), మూడో బహుమతి ప్రపంచ నమూనా పటం (ఇందు, ప్రసన్న) అందుకున్నారు. వీరిని కరస్పాండెంట్ మల్లారపు వరప్రసాద్, కవిత అభినందించారు.

కరాటేలో లిటిల్‌ఫ్లవర్స్ విద్యార్థుల ప్రతిభ

సుమన్ చేతుల మీదుగా బంగారు పతకం అందుకున్న చిన్నారులు

భద్రాచలం, నవంబర్ 6 : ఖమ్మంలో ఆదివారం జరిగిన 27వ జాతీయస్థాయి కరాటే పోటీల్లో భద్రాచలం లిటిల్‌ఫ్లవర్స్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. 5వ తరగతి చదువుతున్న మేడ రాజుల రంజిత్‌కుమార్, దుర్గ దంపతుల కుమార్తె చిరుహాసిని తన ప్రతిభను చాటి, కటాస్ విభాగంలో బంగారు పతకంతోపాటు గ్రీన్‌బెల్ట్ సాధించింది. హాసిని తమ్ముడు 1వ తరగతి చదువుతున్న పునీత్‌కుమార్ తృతీయ బహుమతి సాధించడంతోపాటు గ్రీన్‌బెల్ట్ సాధించాడు. వీరికి ప్రముఖ సినీనటుడు సుమన్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. రంజిత్‌కుమార్ సుమన్‌ను శాలువాతో సత్కరించి, ఆదివాసీలు తయారుచేసిన మెమోంటో అందజేశారు. జాతీయ స్థాయిలో పతకాలు సాధించిన విద్యార్థులను లిటిల్‌ఫ్లవర్స్ యాజమాన్యం అభినందించింది.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

PLOT FOR SALE

★Iconic infra: హైదరాబాద్ HMDA & DTCP అప్రూవ్డ్ లేఅవుట్ ప్లాట్లు @ శ్రీశైలం హైవే కొత్తూరు, సాగర్ హైవే బొంగులూరు, యాచారం & విజయవాడ హైవే లలో. ఫోన్: 9154102338.

KMM-NT-320527

HMDA అప్రూవ్డ్ ప్లాట్లు

★దసరా స్పెషల్ ఆఫర్! 5 గ్రా గోల్డ్ ఫ్రీ HMDA పరిధిలో ఇప్పుడే ఇల్లు కట్టుకొని ఉండటానికి తక్కువ ధరలోనే రెరా అప్రూవ్డ్ ఓపెన్ ప్లాట్స్ బ్యాంక్ లోన్, స్పాట్ రిజి: 8639545438.

NT-320354

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

WANTED

jobs Apply Now!

★రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+చ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.

NT-320535

CHANGE OF NAME

I, **DASARI KAVITHA** (Old Name) W/o. VANAM RANGADHAM, R/O. H.NO. 10-4-105, MAMILLAGUDEM, KHAMMAM CITY & DIST, TELANGANA. I HAVE CHANGED MY NAME AS **VANAM KAVITHA** HERE AFTER MY NAME KNOWN AS **VANAM KAVITHA** (New Name) FOR ALL PURPOSE.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించ కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ

నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు

సెల్ : 9182777073

నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు

సెల్ : 9182777616